జనం కోసం.. అక్షర సమరం

# ఇదీ సంగతి

సంపుటి: 3 - సంచిక: 241 | హైదరాబాద్ | 27 ఏప్రిల్ 2025 | ఆదివారం | 4 పేజీలు



## ఏడాదిన్నరకే..
# తెలంగాణను ఆగంజేశారు..!

(జగదీష్ టేక్మాల్, ఇదీ సంగతి)

ఎన్నో బోగస్ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంను తాము ఎట్టిపరిస్థితుల్లో కూల్చబోము మా కాళ్ళు చేతులు గుల్ల గుల్ల అంటలేవు ప్రభుత్వంను కులగొట్టటానికి.... ప్రజలే మీ వీపులు పగలగొట్టే రోజులొస్తాయని బిఆర్‌యస్ అధినేత మాజీ సీఎం కెసిఆర్ నిప్పులు చెరిగారు. వరంగల్‌లో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో ఆయన సుదీర్ఘ ఉపన్యాసం చేసారు. ప్రాంగణం జనసంద్రంగా మారింది. ఇసుకేస్తే రాలనంతగా జనసమూహం తరలివచ్చారు. కెసిఆర్ స్పీచ్ ఆద్యంతం ప్రజలను ఉత్సహం కలిగించింది. నా కళ్ల ముందే మళ్లీ తెలంగాణ ఇలా మారుతుంటే తట్టుకోలేకపోతున్నానని దుఃఖం బాధ కలుగుతుందన్నారు. ఏడాదిన్నరకే తెలంగాణను ఆగం జేసారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. తులం బంగారం రాలేదు. ఇంటింటికీ మంచినీళ్లు రాలేదు. ఆర్టీసీల్లో మహిళల మధ్య గొడవలు సృష్టించి తెలంగాణను మళ్లీ కకావికలం చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో భూముల ధరలు అద్భుతంగా ఉండేవని.. ఏడాదిలోనే అంతా తలకిందులు చేశారని మండిపడ్డారు. పదేళ బీఆర్ఎస్ పాలనలో.. ఎక్కడో ఉన్న తెలంగాణను చాలా ముందకు తీసుకెళ్లిపోయాం.. పదేళ్లలో అద్భుతమైన పనులు చేసి చూపించాం.. ఎన్నో రంగాల్లో తెలంగాణను నంబర్‌వన్ చేశాం.. చెరువుల నిండా నీళ్లు.. రికార్డుస్థాయిలో పంటలు పండించాం.. తెలంగాణలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసుకున్నాం.. అద్భుతమైన తెలంగాణను తయారు చేసుకున్నామని అన్నారు. 7,500 కొనుగోలు కేంద్రాలు పెట్టి ధాన్యం కొనుగోలు చేశాం.. మిషన్ భగీరథ, కేసీఆర్ కిట్స్, కంటివెలుగు, కళ్యాణలక్ష్మీ లాంటి పథకాలు ఎవరూ అడగకపోయినా అమలు చేశాం.. ఐటీ రంగంలోకి కొత్తగా 7 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు.కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని బీరాలు పలుకుతున్నారు. తాము అధికారంలో ఉండగా విచక్షణతో పనిచేశాం.. రాజశేఖర్ రెడ్డి హయాంలో తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీని అలాగే కొనసాగించామని అన్నారు. ఇలా పనిచేయడం చేతగాక హైడ్రా అనే ఒక దరిద్రాన్ని తీసుకొచ్చి ప్రజలను ఏడిపిస్తున్నారని మండిపడ్డారు. హెచ్‌సీయూ భూములు అమ్ముకుంటున్నారు. అసలు ఏ భూములు అమ్ముకోవాలి. ఏ భూములు అమ్మకూడదో విచక్షణ ఉండాలని సూచించారు.

//// పోలీసులు దుంకు లాడొద్దు /////

వందకు వందశాతం మళ్లీ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని.. ఎవ్వరూ ఆపలేరని అవసరమైతే డైరీల్లో రాసుకోండి అని సూచించారు. పోలీసులు ఎందుకు అనవసరంగా దుంకు లాడుతున్నారు కూడా జాగ్రత్తగా ఉండాలని.. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. అత్యుత్సాహం ప్రదర్శించొద్దని సూచించారు. ఇక నుంచి ఊరుకునే ప్రసక్తే లేదని.. నేను కూడా రేపటినుంచి బయల్దేరుతా ఒక్కొక్కరి సంగతి చూస్తా అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

/// ఆపరేషన్ కగార్ తక్షణమే ఆపేయాలి///

ఛత్తీస్ ఘడ్ పోలీసులు చేపట్టిన ఆపరేషన్ కాగర్ ను వెంటనే ఆపేయాలని కెసిఆర్ డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో గిరిజనులను, అమాయకులను ఊచకోత కోస్తున్నారని తెలిపారు. బలం ఉంద ని ప్రాణాలు తీసుకుంటూ పోవడం కరెక్ట్ కాదని అన్నారు.మావోయిస్టులు శాంతి చర్చలకు వస్తామని అంటున్నారని, వెంటనే కూంబింగ్, కాల్పులు ఆపి.. వారితో చర్చలకు ముందుకు రావాలని కేంద్రానికి సూచించారు. ఆపరేషన్ కగార్ ఆపి, శాంతి చర్చలు జరపాలని కోరుతూ తమ పార్టీ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తుందని కేసీఆర్ పేర్కొన్నారు..

## కాంగ్రెస్ ప్రభుత్వానికి కమిషన్ల పైన ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదు



రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాలలో తడిసిన పంటను పరిశీలించడానికి, రైతులను పరామర్శించడానికి శ్రద్ధనంద్ గంజ్ లోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ సందర్శించడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రైతులు పండించిన ప్రతి గింజ కొంటాం అని గొప్పలు పలికిన రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలులో పూర్తిగా విఫలం అయిందన్నారు.గత పదిహేను రోజుల నుండి తెలంగాణాలో అకాల వర్షాలకు రైతులు తమ పండించిన పంట నష్టపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని మండిపడ్డారు. రైతన్నలు పండించిన వరి పంట అమ్ముకోవడానికి నానా తంటాలు పడుతున్నారని అన్నారు. (నిజామాబాద్, ఇదీసంగతి)

## భూభారతితో నిర్దిష్ట గడువులోపు.. భూ సమస్యల పరిష్కారం

(నిజామాబాద్, ఇదీసంగతి)



నిర్దిష్ట గడువు లోపు రైతుల భూ సమస్యలను పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి నూతన చట్టం ప్రవేశపెట్టిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ఆదివారం నిజామాబాద్ నార్త్, సౌత్ మండలాల పరిధి లోని రైతులకు అర్సపల్లిలోని గ్రామ చావిడిలో ఏర్పాటు చేసిన సదస్సులో భూభారతి చట్టం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు. ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం ద్వారా రైతులు సెక్షన్ 4 లోని సబ్ సెక్షన్ లు 4, 5 ప్రకారం భూ రికార్డులను సవరణ చేసుకునే అవకాశం కల్పించారని సూచించారు. భూ విస్తీర్ణంలో మార్పులు, రికార్డులలో నమోదు కాని విస్తీర్ణాన్ని నమోదు చేయడం వంటి వాటిని తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలలో పరిశీలన జరిపి చేసేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా అధికారాలు కల్పించిందని తెలిపారు. ఫలితంగా రైతులు తమ భూముల రికార్డులకు సంబంధించిన పొరపాట్లను స్థానికంగానే సరి చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలంలోపు రైతులు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారని, మే మొదటి వారంలో అన్ని జిల్లాలలో మొదటగా ఒక్కో మండలంలో దీనిని అమలు చేసి, క్షేత్రస్థాయిలో గమనించిన వివిధ అంశాలను బట్టి ప్రభుత్వం భుభారతి చట్టంలో అవసరమైన మార్పులు, చేర్పులు చేయనుందని వివరించారు. అనంతరం మే, జూన్ మాసాలలో అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు ఏర్పాటు చేసి, భూ సమస్యలపై రైతుల నుంచి అధికారులు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రైతులు భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

ఇదీ సంగతి

జనం కోసం..
అక్షర సమరం

## భూభారతితో నిర్దిష్ట గడువులోపు....

# భూ సమస్యల పరిష్కారం



(నిజామాబాద్, ఇదీసంగతి)

నిర్దిష్ట గడువు లోపు రైతుల భూ సమస్యలను పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి నూతన చట్టం ప్రవేశపెట్టిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ఆదివారం నిజామాబాద్ నార్త్, సౌత్ మండలాల పరిధిలోని రైతులకు అర్సపల్లిలోని గ్రామ చావిడిలో ఏర్పాటు చేసిన సదస్సులో భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు. ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం ద్వారా రైతులు సెక్షన్ 4 లోని సబ్ సెక్షన్ లు 4, 5 ప్రకారం భూ రికార్డులను సవరణ చేసుకునే అవకాశం కల్పించారని సూచించారు. భూ విస్తీర్ణంలో మార్పులు, రికార్డులలో నమోదు కాని విస్తీర్ణాన్ని నమోదు చేయడం వంటి వాటిని తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలలో పరిశీలన జరిపి చేసేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా అధికారాలు కల్పించిందని తెలిపారు. ఫలితంగా రైతులు తమ భూముల రికార్డులకు సంబంధించిన పొరపాట్లను స్థానికంగానే సరి చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలంలోపు రైతులు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారని, మే మొదటి వారంలో అన్ని జిల్లాలలో మొదటగా ఒక్కో మండలంలో దీనిని అమలు చేసి, క్షేత్రస్థాయిలో గమనించిన వివిధ అంశాలను బట్టి ప్రభుత్వం భుభారతి చట్టంలో అవసరమైన మార్పులు, చేర్పులు చేయనుందని వివరించారు. అనంతరం మే, జూన్ మాసాలలో అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు ఏర్పాటు చేసి, భూ సమస్యలపై రైతుల నుంచి అధికారులు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రైతులు భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

వాటిని పరిశీలించి క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సమయంలో తప్పిదాలు చోటుచేసుకున్నాయని, తమకు సరైన న్యాయం జరగలేదని భావిస్తే, సంబంధిత రైతులు అప్పీలు చేసుకునే అవకాశం కల్పించారని, ఈ మేరకు ప్రభుత్వం భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థను ప్రవేశ పెట్టిందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో చేసుకున్న దరఖాస్తులకు సంబంధించి రైతు సంతృప్తి చెందకపోతే 60 రోజుల్లోపు ఆర్డీఓకు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. అక్కడ కూడా తగు న్యాయం జరగలేదని భావిస్తే 30 రోజుల్లోపు కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. ఈ మేరకు రెవెన్యూ కోర్టులను ప్రభుత్వం ఈ నూతన చట్టం కింద పునరుద్ధరిస్తూ, వాటి ద్వారా నిర్ణీత కాల వ్యవధిలో భూ సమస్యల పరిష్కారానికి గడువును నిర్దేశించిందని సూచించారు. ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలలో రెవెన్యూ కోర్టులు వెలువరించే ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించవచ్చని, సీసీఎల్ఏ కు రివిజన్ అధికారాలు సైతం కల్పించారని తెలిపారు. అప్పీలు చేసుకున్న పేద రైతులకు దేశంలోనే తొలిసారిగా ఉచిత న్యాయ సహాయం అందించేలా ఈ కొత్త చట్టం ద్వారా అవకాశం కల్పించారని అన్నారు. జిల్లా స్థాయిలో నియమించబడే న్యాయ సహాయ బృందం అప్పీలు చేసుకున్న పేద, చిన్న, సన్నకారు రైతులకు న్యాయ సలహాలు అందిస్తారని, అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం కూడా అందిస్తారని అన్నారు. ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డులను నిర్వహిస్తారని, ఏటా జరిగే భూమార్పుల రిజిస్టర్, చెరువులు, కుంటలు వంటి భూముల రిజిస్టర్, గ్రామ పహానీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్ వంటి రికార్డులు నిర్వహిస్తారన్నారు. ఆధార్ తరహాలోనే భూకమతాల వారీగా భూదార్ సంఖ్య కేటాయిస్తారని, దీనివల్ల భూ వివాదాలకు ఆస్కారం ఉండదని, ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. అంతేకాకుండా భూముల హద్దులతో కూడిన (మ్యాప్) పటం పట్టా పాస్ బుక్కులలో జత పరుస్తారని తెలిపారు. సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం సమగ్ర రూపంలో తెచ్చిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సుల్లో ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాలరాజు, నాగార్జున, రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వానికి కమిషన్ల పైన ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదు



(నిజామాబాద్, ఇదీసంగతి)

రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాలలో తడిసిన పంటను పరిశీలించడానికి, రైతులను పరామర్శించడానికి శ్రద్ధనంద్ గంజ్ లోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రైతులు పండించిన ప్రతి గింజ కొంటాం అని గొప్పలు పలికిన రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలులో పూర్తిగా విఫలం అయిందన్నారు.గత పదిహేను రోజుల నుండి తెలంగాణాలో అకాల వర్షాలకు రైతులు తమ పండించిన పంట నష్టపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని మండిపడ్డారు. రైతన్నలు పండించిన వరి పంట అమ్ముకోవడానికి నానా తంటాలు పడుతున్నారని అన్నారు, కొనుగోలు కేంద్రాలలో బస్తాల కొరత, హమాలీ కొరత, ట్రాన్స్ పోర్ట్ కీ లారీల కొరత కారణంగా రైతన్నలు మండుటెండలో రోజుల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి ఉందన్నారు. ఇందూర్ జిల్లాలో ఇప్పటివరకు 40% కూడా వడ్ల కొనుగోలు జరగలేదని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వానికి కమీషన్ల పైన ఉన్న శ్రద్ధ రైతుల పైన లేదని ఏద్దేవా చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం 500 బోనస్ అంత బోగస్ అన్నారు రైతు పండించిన పది రకాల పంటలకు బోనస్ ఇస్తానని కేవలం సన్న వడ్లకే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఏద్దేవా చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా రైతులు నష్టపోకుండా వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఎటువంటి తరుగులు తీయకుండా, బస్తాల కొరత, హమాలీ కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రైస్ మిల్లర్ల సమస్య, కొనుగోను కేంద్రాలలో ఉన్న పలు సమస్యలపై జాయిట్ కలెక్టర్ తో ఎమ్మెల్యే ఫోన్ లో మాట్లాడి త్వరతగతిన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక భరోసాగా ఫసల్ భీమా యోజన అమలు చేస్తుంటే గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్ని అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నారని అన్నారు తక్షణమే ఫసల్ భీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ గంజ్ ఇంచార్జ్ శకుంతల, బిజెపి జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు

(భైంసా, ఇదీసంగతి)

భైంసా పట్టణంలోని పాత పోస్ట్ ఆఫీస్ చౌరస్తా వద్ద భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, పట్టణ సీఐ గోపీనాథ్ సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే చట్టం పరమైన చర్యలు తప్పవన్నారు. సరైన పత్రాలు లేని పలు వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రతి ఒక్కరూ వాహనాలకు నంబర్ ప్లేట్లు కనిపించే విధంగా పెట్టుకోవాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలు దగ్గర పెట్టుకోవాలని సీఐ సూచించారు.





Published by **NARSA GOUD** on behalf of **IDEE SANGATHI** Publications Ltd., at H.No.12-64, Gouds Colony, (V) Khanapur, MDL&Dist.Nizamabad-503003, Telangana. and printed by him at SUPRIYA Offset Printers, Thumma Buchaiah Complex, Jawahar Road, Pusalagally, Nizamabad-503001, Telangana. **RNI Regd.No. TELTEL/2013/49476**. Phone: 9575696666, Editor: **NARSA GOUD**, Responsible for selection of News under the PRB ACT.